స్థాపితం : 1930 LONGEST LIVING NEWS PAPER IN TELUGU JOURNALISM Visit Internet Edition @ www.jaminryot.com

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు జీవితప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

# జమీన్ రైతు

సంపుటి : 77 సంచిక :36 8.9.2006 శుక్రవారం 12పేజీలు విడిప్రతి: రూ.3.00

**డి.ఆర్.ఉత్తమలో విందుల పసందు**

- బర్త్‌డే పార్టీలు, ఎంగేజ్‌మెంటు ఫంక్షన్లు, వివాహాలు తదితర శుభకార్యాలకు, కార్పొరేట్ మీటింగులు, సెమినార్లు, గెట్‌టుగెదర్లు మరియు కాన్ఫరెన్స్‌లకు అత్యాధునిక వసతులతో , అన్ని హంగులతో బ్యాంక్వెట్ హాళ్ళు (అన్ని రకముల ఎలక్ట్రానిక్ - సౌండ్, మ్యూజిక్, వీడియో పరికరములతో సహా)
- ప్రతి రోజూ వివిధ రకాల వెజ్&నాన్‌వెజ్ స్పెషల్ బఫే లంచ్ రూ.160/-లకే

మరిన్ని వసతులతో మీకు స్వాగతం పలికే
మీ డి.ఆర్.ఉత్తమ ★ ★ ★ హోటల్
D.R. UTTHAMA HOTEL
23/976, Dhandayudha Puram, Nellore - 3. Phones : 2317777 - 10 Lines

# మంత్రివర్గ విస్తరణకు బ్రేక్?

విజయదశమికి మంత్రివర్గ విస్తరణ జరుపుతానని ముఖ్యమంత్రి చెప్పిన్న మాటలు నిజంకాక పోవచ్చునని పరిశీలకులు చెప్తున్నారు. మంత్రి పదవుల కోసం ఎమ్మెల్యేల నుంచి వస్తున్న ఒత్తిడిని తట్టుకోలేక, కొంత కాలమైనా వారిని శాంతింపజేయడానికి దసరా ముహూర్తం ప్రకటిం



చాడు ముఖ్యమంత్రి. ఆ పని మీద ఢిల్లీ వెళ్లి వచ్చానని కూడా నమ్మింపజేశాడు. ఆ కదలిక ఎమ్మెల్యేలలో కొత్త ఆశలకు ఊపిరి పోసింది. దసరాకు ఖాయం అన్న విశ్వాసంతో పదవుల కోసం ప్రయత్నాలు మొదలు పెట్టారు. జాబితాలో తమ పేరు వుండేటట్లు చూసుకోవడానికి తమకు ఎదురైన దేముళ్లందరికీ మొక్కుతున్నారు. చిల్లర దేముళ్లను సంతృప్తి పరచడానికి ఒప్పందాలు కుదుర్చుకొంటున్నారు.

అయితే అసలు ముఖ్యమంత్రిలో మాత్రం విస్తరణ జరిపే వుద్దేశమే లేదని ఆయన ఆంతరంగికుల కథనం. మంత్రి పదవుల పందారం మొదలు పెట్టడం అంటే, కందిరీగల తుట్టెను కదిలించడం అన్న అభిప్రాయం ముఖ్యమంత్రిలో బలంగా వుందని వీరు చెప్తున్నారు. మంత్రి వర్గ విస్తరణకు ఎంతమాత్రం పరిస్థితులు అనుకూలంగా లేవన్నది వీరి వాదన. కేంద్ర కేబినెట్ నుంచి టిఆర్ఎస్ మంత్రులిద్దరి రాజీనామా వల్ల తెలంగాణాలో రాజకీయ వాతావరణం బాగా వేడెక్కి వుంది; ఉడుకు మిడుకుగా మారుతున్నది. ఇప్పటికిప్పుడు టిఆర్ఎస్ నుంచి కానీ, కెసిఆర్ నుంచి కానీ ప్రమాదం ఏదీ ఎదురుకాక పోయినప్పటికీ; వుద్యమాన్ని ముందుకు తీసుక వెళ్లేందుకు చీపురుపుల్ల సహకారం దొరికినా కెసిఆర్ విడిచి పెట్టడన్న మాట నిజం. మంత్రివర్గ విస్తరణ జరపడం అంటే, కెసిఆర్‌కు లేని బలం సృష్టించి ఇవ్వడమే అవుతుందని ముఖ్యమంత్రి సన్నిహిత వర్గాల వారు వాదిస్తున్నారు. తెలంగాణా నుంచి కనీసం పాతిక మంది సీనియర్ ఎమ్మెల్యేలు మంత్రి పదవులు ఆశిస్తున్నారు. వారిలో కొందరికి తమ తమ జిల్లాలలో మంచి పలుకుబడి వుంది. అయితే తెలంగాణాకు ఎంత ప్రాధాన్యత ఇచ్చినా ఆరేడు మందికి మించి అవకాశం ఇచ్చే పరిస్థితి లేదు. మరీ తెగబడినా పది మంది వరకు సర్దవచ్చు. అప్పటికే మరొక పది పదిహేను మందిలో కడుపు రగిలి పోతుంది. ఇప్పుడున్న తెలంగాణా మంత్రులలో శాఖల పట్ల అసంతృప్తి వుంది. డి.శ్రీనివాస్, షబ్బీర్ ఆలి, ఎం.సత్యనారాయణరావు వంటి సీనియర్లు కూడా లోలోపల మథన పడుతున్నారు. విస్తరణ తర్వాత కూడా వీరికి మంచి శాఖలు రాకుంటే, వీరూ కడుపుమంట జాబితాలో కలిసిపోతారు.

**ముఖ్యమంత్రికి మంత్రి వర్గ విస్తరణ చేయాలన్న కోరిక లేదు. శాసన మండలి ఏర్పాటు వరకు విస్తరణ ముహుర్తాన్ని వాయిదా వేయడం ఉత్తమమని తలపోస్తున్నట్లు సమాచారం.**

కాంగ్రెస్ శాసనసభ్యులు, కార్యకర్తలు ఏ వెనుక నుంచి దొంగదాటుగా సహకారం అందజేసినా, కెసిఆర్ రెచ్చిపోతాడన్నది వాస్తవం. దానివల్ల రాజకీయంగా, శాంతి భద్రతల పరంగా చాలా సమస్యలు వస్తాయి. ఊరకున్న ప్రాణాన్ని కష్ట పెట్టుకోవడం అవుతుంది ఆ పరిస్థితి.

కోస్తాలో కూడా పరిస్థితి అంత సుకరంగా లేదు. కోస్తా, రాయలసీమలలో కనీసం యాభై మంది వరకు మంత్రిత్వాల కోసం చకోర పక్షుల వలె ఎదురు చూస్తున్నారు. వీరిలో ఐదుగురి కంటే అవకాశం ఇచ్చే వసతి లేదు. అంటే ఒకటికి పది మంది ఎమ్మెల్యేలను అసంతృప్తికి గురి చేసినట్లన్న మాట. అసలే హైదరాబాద్ సోదరులుగా పేరు పడిన పి.జనార్దనరెడ్డి, మర్రి శశిధర్‌రెడ్డి పోతిరెడ్డిపాడు నెగడు రాజేసి వున్నారు. ఆంధ్రజ్యోతి దిన పత్రిక దాన్ని ఎగదోస్తున్నది. పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ సామర్థ్యాన్ని పెంచడం వల్ల కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నల్గొండ, ఖమ్మం

తరువాయి 7వ పేజీలో

## రేచల్‌కు పూర్తి స్వేచ్ఛ

విద్యుత్ సంస్థ నిర్వహణలో తనకు ఎదురులేదు అని నిరూపించుకున్నారు - ట్రాన్స్‌కో అధికారిణి శ్రీమతి రేచల్ ఛటర్జీ. ట్రాన్స్‌కో నుంచి ముగ్గురు పాత డైరెక్టర్లను తీసివేసి, ఇద్దరు కొత్త వారిని నియమింప జేయడంలో ఆమె అటు విద్యుత్ మంత్రిని, ఇటు ఇంధన శాఖ కార్యదర్శినే కాక, ముఖ్యమంత్రి పేషీ అధికారులను కూడా ప్రక్కన పెట్టగలిగారు. రేచల్ ఛటర్జీ పట్ల ముఖ్యమంత్రికి అపరిమిత విశ్వాసం వుంది. ఉచిత విద్యుత్ పథకం అమలులో ఆమె సమర్థత వల్లనే ప్రభుత్వ ప్రతిష్ట పెరుగుతున్నదని; ఆచరణలో ఎక్కడా చిన్న ఇబ్బంది కూడా లేకుండా చూస్తున్నదని; ప్రతిపక్షాలు వేలెత్తి చూపే అవకాశం లేకుండా నిర్వహిస్తున్నదని ముఖ్యమంత్రి సంతోష పడుతున్నారు. కాంగ్రెస్ పార్టీకి, ప్రభుత్వానికి ఎంతో కీలకమైన ఉచిత విద్యుత్ పథకం ఇంత సునాయాసంగా అమలౌతుందని తాను కల కూడా కనలేదని; అంత గొప్పగా పని చేస్తున్న అధికారిణికి స్వయం

తరువాయి 6వ పేజీలో

## కాంగ్రెస్ గూటిలోకి ఎస్వీ సుబ్బారెడ్డి!

కర్నూలు జిల్లా తెలుగుదేశం సీనియర్ నేత, శాసనసభ్యుడు ఎస్వీ సుబ్బారెడ్డి కాంగ్రెస్‌లో చేరడానికి నిర్ణయం తీసుకున్నట్లు కన్పిస్తున్నది. సుబ్బారెడ్డి మొదట నుంచి 'తెలుగుదేశం పార్టీలో అసమ్మతి వాది క్రిందే లెక్క ఆ జిల్లాలో తెలుగుదేశం పార్టీ వల్ల ఆయన వలె లాభపడిన కుటుంబం మరొకటి లేదు. ఆయన కుమార్తెను మంత్రిగా పెంచాడు చంద్రబాబు; అల్లుడు భూమా నాగిరెడ్డి ఎమ్పీగా చాలాకాలం వున్నాడు. ఆయన శాసనసభ్యుడు. రాజకీయంగానే కాక, ఆర్థికంగా కూడా సుబ్బారెడ్డి కుటుంబం గత పదేళ్ల కాలంలో కోట్లకు పడగలెత్తింది. హైదరాబాద్ నగరంలో వారి ఆస్తుల విలువ కోట్లలో వుంటుందని వినికిడి. తెలుగుదేశం అధికారంలో వున్నన్ని రోజులూ కర్నూలు జిల్లాలో భూమా మాటకు ఎదురు లేదు. ఇన్ని ప్రయోజనాలను అనుభవిస్తూ కూడా ఎస్వీ సుబ్బారెడ్డి మాత్రం ఎప్పుడూ ఏదో ఒక నెపంతో చంద్రబాబుపై అలుక వహిస్తూనే వుంటాడు. అదొక అలవాటాయనకు.

ఇప్పుడు కూడా అలుకపాన్పు మీదే పవళించి వున్నట్లున్నారాయన. గత వారంలో ఒక రోజు ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డిని కలిసి, కాంగ్రెస్‌లోకి రావడానికి ఆసక్తి చూపినట్లు వినికిడి. అయితే, కర్నూలు జిల్లా నేతల సమ్మతి తీసుకోనిదే తాను నిర్ణయం తీసుకోలేనని; కొంత కాలం ఆగమని సలహా ఇచ్చాడట ముఖ్యమంత్రి.



సిఎం గది నుంచి బయటకు వచ్చిన తర్వాత, అక్కడే కన్పడిన విలేకరులతో సుదీర్ఘంగా తన మనసులోని భావాలను పంచుకున్నారు. రాజశేఖరరెడ్డి ప్రభుత్వ పాలన ఎంతో గొప్పగా వుంది; ఎన్నో ఏళ్ల తర్వాత రైతు మేలు కోసం పనిచేసే ఒక మంచి ప్రభుత్వాన్ని చూస్తున్నాము; వైఎస్ పాలనలో పల్లె జనం మహా సంతోషంగా వున్నారు; అది చూసి చంద్రబాబుకు కన్ను కుడుతున్నది. తప్పులు వెతకమని మమ్మల్ని పీడిస్తున్నాడు. ఇరిగేషన్‌కు సానా మారుతి, రింగ్‌రోడ్డుకు సంబంధించి పయ్యావుల కేశవ్ ఇదే పనిలో వున్నారు. గతంలో నేను కూడా ఆర్‌అండ్‌బి మంత్రిగా పని చేశాను కాబట్టి, రింగ్‌రోడ్డు వ్యవహారంలో తప్పులు బయటకు తీయమని నాకూ చెప్పాడు. మంచి పనులు తప్ప ఇటువంటి లోపాలు వెతికే పని నేను చేయలేను అని చెప్పాను... అన్నాడు ఎస్వీ సుబ్బారెడ్డి.

అసలు చంద్రబాబుకు ఎవరూ సంతోషంగా వుండడం ఇష్టం లేదు, చూడలేడు అన్నారాయన. తాను ఆర్‌అండ్‌బి మంత్రిగా వున్నప్పుడు ఒకరోజు ఢిల్లీలో అప్పటి ప్రధానమంత్రి దేవెగౌడను కలుద్దామని అపాయింట్‌మెంట్ అడిగాను. ఆ రోజులలో తెలుగుదేశం పార్టీ దయతో కేంద్రంలో ప్రభుత్వం నడిచేది కాబట్టి, నేను అడగగానే అధికారులు సరేనన్నారు. ఈ వార్త చంద్రబాబుకు ఎట్లా తెలిసిందో కానీ, ఎపి భవన్ కమిషనర్‌కు వెంటనే

తరువాయి 7వ పేజీలో

## పత్రికల నుంచి పార్టీని రక్షించరా?

రాష్ట్ర ప్రభుత్వం పైన దిన పత్రికలన్నీ విష ప్రచారం చేస్తుంటే, పార్టీ నేతలందరూ పట్టీపట్టనట్లు వ్యవహరించడం ఏమిటని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నాయకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈనాడు, ఆంధ్రజ్యోతి దిన పత్రికలు మొదట నుంచి అదే ధోరణిలో వున్నాయి. వారిపై పార్టీకి పట్టులేదు అని సరిపెట్టుకోవచ్చు. కానీ కాంగ్రెస్ నుంచి రాజ్యసభ సభ్యత్వం తీసుకోవడంతో పాటు, ముఖ్యమంత్రి ద్వారా వందల కోట్ల రూపాయల లాభం కలిగే పనులు చేయించుకున్న గిరిష్ సంఘీ, వార్త దిన పత్రిక కూడా పనిగట్టుకుని ప్రభుత్వంపై బురద చల్లడం ఏమిటని వీరి ప్రశ్న. ముఖ్యమంత్రి వద్ద ఇటువంటి ప్రశ్నలు వేసే ధైర్యం ఎవరికీ లేదు. కానీ పిసిసి అధ్యక్షుడు కె.కేశవరావు అంటే మాత్రం వీరికి ఎక్కడ లేని చనువు వచ్చేస్తుంది. గాంధీభవన్‌కు వచ్చే ప్రతి ఎమ్మెల్యే కెకెకు ఈ ప్రశ్నలు సంధిస్తున్నారు. వాటికి సమాధానం చెప్పడం ఆయన తరం కావడం లేదు.

తరువాయి 7వ పేజీలో

## మంత్రివర్గ విస్తరణ

మొదటి పేజీ తరువాయి

జిల్లాలలో విస్తరించి వున్న నాగార్జున సాగర్, ప్రకాశం బ్యారేజీ ఆయకట్టు రైతాంగంలో ఈ వార్తలు తీవ్రమైన కలకలాన్ని సృష్టిస్తున్నాయి. అటు కర్నూలు రైతులు కూడా గగ్గోలు పెడుతున్నారు.

రాయలసీమ ప్రయోజనాల కోసం ముఖ్యమంత్రి అంత సాహసోపేతంగా రెగ్యులేటర్ సామర్థ్యం పెంచుతుంటే, అదే రాయలసీమ జిల్లా రాజకీయవాదులు తమకు అన్యాయం జరిగిపోతున్నదని గోల చేయడం విచిత్రం.

ఈ దశలో మంత్రివర్గ విస్తరణ జరిపితే రాయలసీమ, కోస్తా జిల్లాలలో కూడా అశాంతి చెలరేగే ప్రమాదం వుంది. పదవులు రాని ఎమ్మెల్యేల మీద ముఖ్యమంత్రికి పూర్వపు పట్టు వుండే అవకాశం లేదు. వారికి ఎన్ని పనులు చేసినా, ప్రభుత్వం ధనం ఎంతగా దోచి పెడుతున్నా, వాటన్నిటికంటే వారికి మంత్రిత్వమే ముఖ్యం కావడం అందుకు కారణం. అది రాదు అని తేలిపోతే ఇక ముఖ్యమంత్రితో వారికి ఎ[illegible]వంటి మొగమాటాలూ వుండే అవకా[illegible] లేదు. వీరు వెనుక నుంచి సహకారం అందజేయడం మొదలు పెడితే, చిన్న సమస్య కూడా పెద్దదై పోతుంది. అంత ప్రమాదం కొని తెచ్చుకోవడానికి రాజశేఖరరెడ్డి సిద్ధంగా లేరు.

శాసన మండలి వరకు విస్తరణ ముహూర్తాన్ని వాయిదా వేయడం ఒక్కటే ఈ సమస్యకు పరిష్కారమని ఆయన భావిస్తున్నారట. శాసన మండలి ఏర్పాటు మార్చి నెలాఖరుకు పూర్తి కావచ్చునని అంచనా. అప్పటికి బడ్జెట్ సమావేశాలు కూడా ముగింపుకు వస్తాయి. మండలి ద్వారా అర్హత పొందే ఒకరిద్దరు సీనియర్లకు కూడా విస్తరణలో ఒకేసారి అవకాశం కల్పించవచ్చు.

ఈ అభిప్రాయంతో ముఖ్యమంత్రి ఆంతరంగికులు గత రెండు రోజులుగా అటు సెక్రటరియేట్లో, ఇటు గాంధీభవన్‌లో కూడా ప్రచార కార్యక్రమం చేపట్టారు. చిన్న మంత్రివర్గాలతో ప్రభుత్వాలను నడపడం మనకు కొత్తేమీ కాదని; చంద్రబాబు ఒక దశలో కేవలం 16 మంది మంత్రులతో రెండేళ్ల పాటు నడిపించాడని; అంతకు ముందు నీలం సంజీవరెడ్డి కూడా కేవలం 12 మందితో మంత్రివర్గాన్ని కొనసాగించారని వీరు ప్రచారం చేస్తున్నారు. కడప జిల్లా ప్రాతినిథ్యం గురించి కూడా వీరొక వింత వాదన బయటకు తెచ్చారు. 1972 వరకు ఏ ముఖ్యమంత్రి కూడా కడప జిల్లా వాసులకు మంత్రి పదవి ఇవ్వలేదు. దానివల్ల జిల్లాకు జరిగిన నష్టం కూడా లేదు. అందువల్ల ఇప్పుడు కడప జిల్లాకు మంత్రి లేనంత మాత్రాన ఇబ్బంది ఏమిటి అని ప్రశ్నిస్తున్నారు వీరు. మంత్రిత్వాలు ఆశించే ఎమ్మెల్యేలు ఎదురు పడినప్పుడల్లా వారితో మాటామంతీ కలిపి, ఇటువంటి వాదనలను వారి మెదళ్లలోకి ఎక్కించమని ఆదేశించాడట ముఖ్యమంత్రి.

## ఎస్వీ సుబ్బారెడ్డి

మొదటి పేజీ తరువాయి

ఫోన్ చేసి, ప్రధానమంత్రిని కలవవలసిన అవసరం ఏదీ లేదు, అపాయింట్‌మెంట్ రద్దు చేసుకుని హైదరాబాద్ వచ్చేయమని చెప్పండి అని సందేశం పంపాడు. అంత కుళ్లుబోతు మనిషి చంద్రబాబు. మంత్రులను బానిసలుగా చూసేవాడు. అవన్నీ మర్చిపోయి ఇప్పుడు రాజశేఖరరెడ్డి మీద దండెత్తమని మాకు చెప్తున్నాడు; నేనుగా ఆ పని చస్తే చేయను అని ఖండితంగా చెప్పాడు ఎస్వీ సుబ్బారెడ్డి. ఒక గంటకు పైగా ఆయన తమను కూర్చోబెట్టుకుని ఈ కథంతా ఎందుకు వినిపిస్తున్నాడో అర్థం కాక, విలేకరులు ఒకరి ముఖం ఒకరు చూసుకున్నారు.

## పార్టీని రక్షించరా?

మొదటి పేజీ తరువాయి

ఏదో ఒకటి చేసి మీడియా దాడుల నుంచి పార్టీని కాపాడలేక పోతే, ప్రజలలో పార్టీ పట్ల, ప్రభుత్వం పట్ల కూడా తీవ్రమైన వ్యతిరేకత ప్రబలి పోతుందని వీరు హెచ్చరిస్తున్నారు. మంచి మనిషిని కూడా పదిసార్లు వీధిలో నిలబెట్టి దొంగ దొంగ అని నిందిస్తే, చుట్టుప్రక్కల వారు అతను నిజంగా దొంగేనేమో అని శంకించే ప్రమాదం వుంది. అటువంటిది మనం చేసే ప్రతి తప్పుడు పనినీ పత్రికలు పొరబడుతూ వున్నా పట్టించుకోకుండా వదిలి వేస్తే, జనంలో ఎటువంటి అభిప్రాయాలు కల్గుతాయో ఆలోచించరేమని నిలదీస్తున్నారు వీరు.

అర్జెంట్‌గా ఈ పరిస్థితిని చక్కదిద్దకపోతే, రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కోలుకోలేని రీతిలో నష్టపోతుందని; వందల వేల కోట్లు స్వాహా అవుతున్నట్లు వార్తలు వస్తున్నప్పుడు, అందులో కొంత పార్టీ కోసం ఖర్చు పెట్టి, మీడియా లోపాన్ని సరిదిద్దితే నష్టమేమిటి అని అడుగుతున్నారు. కాంగ్రెస్ సానుభూతిపరుల చేత ఒక పత్రిక పెట్టించవచ్చు కదా అన్నది వీరి కోరిక.



నెల్లూరు ఇందిరాభవన్‌లో లేపాక్షి హస్త కళల ప్రదర్శనలో భాగంగా ఏర్పాటైన బొమ్మల కొలువు

## డిఎస్పీ "దేవ"

5వ పేజీ తరువాయి

శీలంగా లేకపోవటం కూడా తమకు పూలబాట కానుందని మాదాల వర్గం విశ్వసిస్తోంది. కాంగ్రెస్ పార్టీలో వుంటున్న ఆయన మాజీ అనుచరులు కూడా మాదాల నాయకత్వంపై అనుకూల సంకేతాలు పంపుతున్నారనేది ఒక సమాచారం. ఈ ప్రక్రియలో ప్రధానంగా ఏదో ఒకరకంగా మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డితో సర్దుబాటు చేసుకోగలిగితే రానున్న ఎన్నికల్లో 'దేశం' టిక్కెట్ పొంది, ఉదయగిరి ఎమ్మెల్యేగా పోటీచేసి గెలవటం సునాయాసమవుతుందని మాదాల వర్గం భరోసాగా వుంది. అందుకోసం దాపక్రింద నీరులా ఇప్పటి నుంచే సరైన ప్రణాళికతో పథక రచన చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకొంటున్నట్లు ప్రచారం జరుగుతుంది.




